హాస్యాల్ సత్ వాలుగా సెటైర్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
08-09-2025,సోమవారం

# నేపాల్ లో సోషల్ మీడియాపై నిషేధం

.నేపాల్లో కర్ఫ్యూలో ఓకరు మరణం 80 మందికి తీవ్ర గాయలు

.ఫేస్‌బుక్, ట్విట్టర్ , ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్రధాన సోషల్ మీడియా ప్లాట్‌ఫారంలపై నిషేధం

.అవినీతి వ్యతిరేక ఉద్యమంతో అట్టుడుకిన నేపాల్

.జెన్2 పేరుతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని అక్కడి యువత చేపట్టింది.




**నేపాల్,సెప్టెంబర్08:**నేపాల్ లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గత కొన్ని రోజులుగా కొనసాగుతున్నది.ఆదివారం ఈ ఆందోళనలు మరింతగా పెరిగాయి. ఆందోళనకారులు పార్లమెంట్ లోకి దూసుకెళ్లారు. పరిస్థిని అదుపు చేయడానికి ప్రభుత్వం ఖాట్మండులో కర్ఫ్యూ విధించింది. సోషల్ మీడియాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని జర్నలిస్టు సంఘాలు కూడా ఆందోలనకు దిగాయి. జెన్2 పేరుతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని అక్కడి యువత చేపట్టింది. ఆందోలనకారులపై భాష్పవాయువును ప్రయోగించారు. ప్రధాని ఒలి తీరును ఆందోళనకారులు తప్పుపట్టారు. మీడియాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని జర్నలిస్టు సంఘాలు కూడా ఆందోలనలు చేపట్టాయి.సామాజిక మాధ్యమాలపై నిషేధంఖాట్మండుతో పాటు దేశంలోని ఇతర నగరాల్లో కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోలనలు మిన్నంటాయి. దీంతో ప్రభుత్వం సోషల్ మీడియాపై నిషేధం విధించింది. ఫేస్బుక్,ఇన్స్టా,వాట్సాప్ సమా పలు సామాజిక మాధ్యాలపై కూడా ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ క్రమంలో నేపాల్ ప్రభుత్వం మొత్తం 26 యాప్స్ పై బ్యాన్ విధించింది. సోషల్ మీడియాపై బబ్యాన్ ఎత్తేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు.అవినీతి వ్యతిరేక ఉద్యమంతో అట్టుడుకిన నేపాల్ ప్రస్తుతం నేపాల్లో కర్ఫ్యూను విధించారు. ప్రస్తుతం ఖాట్మండుతో పాటు విరాటనగర్,భరత్‌పూర్,పోఖ్రా వంటి10 నగరాల్లో ఆందోళనలుకొనసాగుతున్నాయి. గురువారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిషేధం మానవ హక్కులు, పత్రికాస్వేచ్ఛా సంఘాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రధానమంత్రి కెపి శర్మ ఒలి నేతృత్వంలోని నేపాల్ ప్రభుత్వం వాక్ స్వేచ్ఛను అడ్డుకుంటుందని, వ్యాపారాలకు హాని కలిగిస్తుందని ఆరోపించింది.వారం రోజులు గడువు ఇచ్చినా నమోదుకాని రిజిస్ట్రేషన్లు కోర్టు ఆదేశం మేరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడాని >>2



# బతుకమ్మ చీరల పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,సెప్టెంబర్08:**బతుకమ్మ పండుగ సమీపిస్తున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి చీరల పంపిణీ విషయంలో కొత్త మార్పులు చేస్తూ, ప్రత్యేకంగా డ్వాక్రా మహిళలకు మాత్రమే ఈ కానుక అందించాలని నిర్ణయించింది.అక్కాచెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక" పేరుతో ఈ పథకాన్ని ప్రారంభించింది.ఇప్పటివరకు ఆధార్ ఉన్న 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ చీర ఇచ్చే విధానం ఉండేది. కానీ రేవంత్ సర్కార్ కొత్త విధానం తీసుకొచ్చింది.ఇకపై కేవలం స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) సభ్యులకే చీరలు ఇస్తారు. ఒక్కొక్కరికీ ఒకటి కాకుండా రెండేసి చేనేత చీరలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.పథకం అమలు ఎలా?ఈ నెల 21 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి.అదే సందర్భంలో"ఇందిరా మహిళా శక్తి" పథకం కింద ఈ చీరల పంపిణీ చేపడుతున్నారు. పట్టణాల్లో మెప్మా, గ్రామాల్లో డీఆర్‌డీఓ ద్వారా సభ్యుల వివరాలు సేకరిస్తున్నారు.గల సభ్యురాలిని తప్పక గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు.ప్రభుత్వం చీరల తయారీ బాధ్యతను చేనేత సహకార సంఘాలకు అప్పగించింది.మహబూబ్‌నగర్ జిల్లాలోనే తొమ్మిది లక్షలకు పైగా చీరలు అవసరమని అధికారులు అంచనా వేశారు.ఈ నెల15వ తేదీ లోపు చీరలు >>2



## ఈరోజు బంగారం, వెండి ధరలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్06:** అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉన్నందున,ఈఏడాది ఇప్పటి వరకు బంగారం ధరలు 35 పెరిగాయి.శ్రీ బంగారం ధర 1,07,807 ప్రతి 10 గ్రాముల గరిష్టానికి చేరి,1,07,740 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా శ్రీబంగారం ధర 3,653.30 పౌన్సుకు ముగిసింది.బంగారం ర్యాలీకి ప్రధాన కారణాలు వ్యవస్థాపకురాలు సుగంధా సచ్దేవా ప్రకారం,అమెరికా ఉద్యోగ మార్కెట్ బలహీనత, ఫెడ్ చైర్మన్ పావెల్ నుండి వచ్చిన మృదువైన వ్యాఖ్యలు,వడ్డీ రేట్లు తగ్గించే అంచనాలు,అలాగే భౌగోళిక రాజకీయ అనిశ్చితులు బంగారానికి మద్దతు ఇస్తున్నాయి.అలాగే,డాలర్‌పై ఆధారాన్ని తగ్గించుకోవడానికి ప్రపంచ దేశాలు భారీ స్థాయిలో బంగారం కొనుగోలు చేస్తుండటం కూడా ప్రధాన కారణం.ప్రస్తుతం గ్లోబల్ రిజర్వ్‌లో బంగారం వాటా 24 కు చేరింది, ఇది 30 ఏళ్లలో అత్యధికం.గోల్డ్‌మాన్ >>2



## గణేశ్ నిమజ్జనం తరువాత ముంబై బీచ్‌ల్లో క్లీనింగ్ డ్రైవ్

**ముంబై,సెప్టెంబర్08:**గణేశ్ నిమజ్జనంఅనంతరం సముద్ర తీరాలు చెత్తతో నిండిపోవడం సహజం. ఈసమస్యను పరిష్కరించడానికి బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్,మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవీస్ భార్యఅమృత ఫడ్నవీస్ స్వయంగా బీచ్‌లపై చెత్తను తొలగిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచారు.ప్రస్తుతం వీరితో సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా పాపులర్ అవుతోంది.గణేశ్ ఉత్సవాల తరువాత బీచ్‌లలో కలుషితం మహారాష్ట్రలో అత్యంత వైభవంగా జరిగే గణేశ్ ఉత్సవాలు,ముఖ్యంగా అనంత చతుర్దశి రోజున,జుహు,గిర్గావ్ వంటి ప్రముఖబీచ్‌లలో లక్షలాది మంది భక్తులు నిమజ్జనం చేస్తారు.దీనికారణంగా విగ్రహాల అవశేషాలు పూలు,పూజాసామగ్రి తీరప్రాంతాల్లో పేరుకు పోయి కాలుష్యాన్ని పెంచుతాయి.క్లీనింగ్ డ్రైవ్‌లో ప్రముఖుల భాగస్వామ్యం ఈ సమస్యను పరిష్కరించేందుకు దివ్య ఫౌండేషన్ మరియు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కలిసి జుహు బీచ్‌లో క్లీనింగ్ డ్రైవ్ చేపట్టాయి. ఈ కార్యక్రమంలో అక్షయ్ కుమార్, అమృత ఫడ్నవీస్‌తో పాటు బీఎంసీ కమిషనర్ డాక్టర్‌భూషణ్ గగ్రాని పాల్గొన్నారు.వీరు ఉత్సాహంగా చెత్తను తొలగిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగాఅమృత ఫడ్నవీస్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ అభియాన్ దేశవ్యాప్తంగా పరిశుభ్రతపై చైతన్యం >>2

# డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ ఫేజ్ 2, 3కు శ్రీకారం - రూ.7,360 కోట్ల వ్యయం



**హైదరాబాద్,సెప్టెంబర్08:**హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు మూసీ నదిని పునరుజ్జీవనం చేసేందుకు ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది.రూ.7,360 కోట్ల వ్యయంతో గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు ఫేజ్ 2, 3 పనులకు నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టు హమ్ విధానంలో అమలు చేయబడుతుంది. ఇందులో ప్రభుత్వం 40పెట్టుబడి పెట్టగా, కాంట్రాక్టు కంపెనీ 60 నిధులను సమకూరుస్తుంది.మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసిల నీటి వినియోగం ప్రస్తుతం నగరానికి రోజుకు 580 నుండి 600 ఎంజిడిల నీరు సరఫరా అవుతుంది.2027 నాటికి ఈ డిమాండ్ 835 ఎంజిడిలకు,2047 నాటికి 1114 ఎంజిడిలకు పెరిగే అవకాశం ఉంది.ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అదనంగా 300 ఎంజిడిల నీటిని సరఫరా చేయడానికి ఫేజ్ 2, 3 ప్రాజెక్టు రూపకల్పన చేశారు. గోదావరి నది నుంచి 30 టీఎంసిల నీటిని ఉపయోగించే అవకాశం ఉండటంతో, మల్లన్నసాగర్ రిజర్వాయర్ ద్వారా 20 టీఎంసిల నీరు తరలించనున్నారు. ఇందులో 17.5 టీఎంసిలు తాగునీటి కోసం, మిగతా 2.5 టీఎంసిలు మూసీ ప్రక్షాళన,జంట జలాశయాల పునరుజ్జీవన కోసం వినియోగిస్తారు.ఈ ప్రాజెక్టుకింద ఘనపూర్ వరకు 3000 ఎంఎం దయామీటర్ భారీ పైప్‌లైన్ నిర్మించనున్నారు. అదేవిధంగా ఘనపూర్,షామీర్పేట్ వద్ద 1170 ఎంఎల్ సామర్థం గల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు.మన్నూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణం కూడా చేపడుతున్నారు.రెండు ఏళ్లలో ప్రాజెక్టు పూర్తి లక్ష్యం ప్రాజెక్టును వచ్చే రెండు ఏళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.డిసెంబర్2027 నాటికి నగరానికి ప్రతిరోజూ తగినంత నల్లా నీరు అందించడమే ఈపథక ప్రధాన ఉద్దేశ్యం.ఈ ప్రాజెక్టుకింద జిహెచ్ఎంసి,ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు,గ్రామపంచాయతీలకు తాగునీరు అందుతుంది.రూ.1200కోట్ల వ్యయంతో71 రిజర్వాయర్లు నిర్మిస్తారు.వీటిలో ఇటీవల పూర్తిచేసిన 15రిజర్వాయర్లను త్వరలో ప్రారంభించనున్నారు.అదే సమయంలో కోకాపేట్ లేఅవుట్ సమగ్ర అభివృద్ధి ప్రాజెక్టుకుకూడా శంకుస్థాపన జరగనుంది.రూ.298 కోట్ల వ్యయంతో అమలు చేసే ఈప్రాజెక్టు ద్వారా తాగునీటి సరఫరాతో పాటుమురుగు నీటి వ్యవస్థను అభివృద్ధి చేస్తారు.దీనిద్వారా 13 లక్షల మంది ప్రజలు లబ్ధి పొందనున్నారు.

# నెల్లుట్ల రమాదేవికి కాళోజీ సాహితీ పురస్కారం



**హైదరాబాద్,సెప్టెంబర్08:**ప్రజాకవి,పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు పేరిట తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది.ఈ సంవత్సరం 2025వ సంవత్సరానికి గాను కాళోజీ సాహితీ పురస్కారం కోసం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈకమిటీకి తెలంగాణరాష్ట్ర గీత రచయిత,లోకకవి అందెశ్రీ అధ్యక్షత వహించారు.కమిటీ పరిశీలన తర్వాత,ఈసారి ప్రముఖకవయిత్రి,రచయిత్రి,కాలమిస్ట్ నెల్లుట్ల రమాదేవిని 2025 కాళోజీ సాహితీ పురస్కారం గ్రహీతగా ఎంపిక చేసింది.ఈనిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదించి, రమాదేవికి అభినందనలు తెలిపారు.ప్రముఖ కవయిత్రి,రచయిత్రి రమాదేవి గౌరవం కాళోజీ జయంతి ఉత్సవాలలో భాగంగా,తెలంగాణ భాషాదినోత్సవం సందర్భంగా ఈ పురస్కారాన్ని సెప్టెంబర్ 9,2025 సాయంత్రం 6గంటలకు రవీంద్రభారతిలో అందజేస్తారు.ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు,పొన్నం ప్రభాకర్,ఇతర ప్రముఖులు పాల్గొంటారు.రమాదేవి స్వస్థలం స్టేషన్ ఘన్పూర్.ఆమెఆంధ్రా బ్యాంకులో సీనియర్ మేనేజర్గా పనిచేసి,ప్రస్తుతం బ్యాంక్ ఉద్యోగులకు ట్రైనింగ్ ఫ్యాకల్టీగా సేవలందిస్తున్నారు. కవిత్వం, కార్టూన్లపై పలు రచనలు ప్రచురించారు. ఇప్పటికే సాహితీ రంగంలో అనేక పురస్కారాలు అందుకున్నారు.ఈసారి కాళోజీ పురస్కారం రమాదేవి సాహితీ ప్రయాణానికి మరొక గొప్ప గుర్తింపు కానుంది.2023 సంవత్సరానికిగాను ప్రముఖకవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్‌ను వరించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్.

# పాతబస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్




**హైదరాబాద్,సెప్టెంబర్08:** హైదరాబాద్ నగర అభివృద్ధిలో మెట్రో రైలు ప్రాజెక్ట్ ఎప్పటికప్పుడు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తోంది. ఇప్పటికే నగరంలోని పలు ప్రాంతాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చి,ప్రజలకు ప్రయాణ సౌలభ్యాన్ని కల్పిస్తున్నాయి.అయితే ఓల్డ్ సిటీ భాగంలో మెట్రో విస్తరణకు సంబంధించిన చర్చలు,సాంకేతిక సమస్యలు,రాజకీయ అంశాలు, ఆస్తులస్వాధీనం వంటి కారణాల వల్ల కొంతకాలంగా ఆలస్యమయ్యాయి.ఇప్పుడు ఈ ప్రాంతంలో పనులు వేగం పుంజుకోవడం స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలులిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో అత్యంత ముఖ్యమైన రైట్ ఆఫ్ వే దశకు చేరుకున్నారు. ఇది పూర్తయిన తర్వాతే అసలు నిర్మాణపనులు వేగంగా కొనసాగుతాయి. రైట్‌ఆఫ్‌వే అంటే,మెట్రో ట్రాక్ కోసం అవసరమైన రహదారి విస్తరణ, ఆస్తుల కూల్చివేత, స్థలాల స్వాధీనం వంటి కీలకమైన కార్యక్రమాలు.ఈ ప్రక్రియపూర్తి అయిన తర్వాతే మెట్రో స్తంభాలు, స్టేషన్లు నిర్మాణం సాఫీగా సాగుతాయి.గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్స్ పనుల్లో ఎటువంటి లోపాలులేకుండా,డిఫరెన్షియల్ గ్లోబల్‌పొజిషనింగ్ సిస్టమ్ ద్వారా సర్వేలు నిర్వహిస్తున్నారు.దీనికి డ్రోన్ సర్వేల డేటాను కూడా అనుసంధానం చేస్తున్నారు.7.5కిలోమీటర్ల పొడవైనఈ మార్గాన్ని చిన్నచిన్న భాగాలుగా విభజించి, నిర్దేశిత ప్రదేశాలను గుర్తించడానికి హై ప్రెసిషన్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్స్ రిసీవర్లను >>2

# మాతా, శిశు వైద్యసేవలకు ఊతం



**విజయవాడ,సెప్టెంబర్08:** ప్రభుత్వాస్పత్రుల్లో మాతా,శిశు వైద్య సేవలను విస్తరింపజేసి గర్భిణులు,నవజాత శిశువుల మరణాలను తగ్గించే కూటమి ప్రభుత్వ ప్రయత్నాల్లో ఒక పెద్ద అడుగు ముందుకు పడనుంది. గుంటూరు, కాకినాడ సర్వజన ఆస్పత్రు(జిజిహెచ్ )ల్లో రెండు నూతన ఎంసిహెచ్ (మదర్ అండ్ చైల్డ్ కేర్) బ్లాకుల ద్వారా సేవలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధమైంది. త్వరలో అందుబాటులోకి రానున్న ఈరెండు బ్లాకుల్లో వైద్యసేవలందించడానికి అవసరమయ్యే వైద్య పరికరాలను,ఇతర అవసరమైన వస్తువులను రూ. 51.33 కోట్లతో కొనుగోలు చేయడానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు.రెండు నూతన ఎంసిహెచ్ బ్లాకులు.గుంటూరు జిజిహెచ్‌లో పూర్వవిద్యార్థుల ఆర్థిక సహకారంతో రూ.86కోట్లతో నిర్మించబడుతున్న నూతన ఎంసిహెచ్ బ్లాకు త్వరలో పూర్తి కానున్నది. దీనిలో 500 పడకల ద్వారా మాతా,శిశు వైద్యసేవల్ని విస్తృతం చేయనున్నారు.ఇదే రీతిన,కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల పూర్వ విద్యార్థులసహకారంతో రూ.46కోట్లతో నిర్మాణంలో వున్న మరో ఎంసిహెచ్ బ్లాకు కూడా త్వరలో పూర్తి కానున్నది.దీనిలో కూడా మరో 500 పడకలతో సేవలందించేదుకు వీలుంది.ఈరెండు ఎంసిహెచ్ బ్లాకుల ద్వారా సేవలందించేందుకు అవసరమైన వైద్య పరికరాలు,అనుబంధ సామగ్రిని రూ.51.33 కోట్లతో కొనుగోలు చేయడానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అనుమతించారు.మొత్తం 332 రకాలకు చెందిన 5,687 పరికరాలు మరియు సామగ్రిని కొనుగోలు చేస్తారు.వైద్య పరికరాలను భారీ స్థాయిలో కొనుగోలు గుంటూరు జిజిహెచ్లో 37రకాలకు చెందిన 1,187 పరికరాలను రూ.23.51 కోట్లతో అందజేస్తారు. కాకినాడ జిజిహెచ్ లో 295 రకాలకు చెందిన 4,500 పరికరాలను రూ.27.82 కోట్లతో ఏర్పాటు చేస్తారు.ఈకొత్త బ్లాకుల కోసం పడకలు,బెడ్లు, ఐసియు బెడ్లు, పేషెంట్ మోనిటర్లు, వెంటిలేటర్లు,డీఫిబ్రిరేటర్లు, >>2

# ముంబై, బెంగళూరు, కోల్‌కతా, చెన్నై, ఢిల్లీపై బ్లడ్ మూన్




**న్యూఢిల్లీ,సెప్టెంబర్08:** సెప్టెంబర్ 7-8 తేదీల్లో 2025 భారత్‌లో ఒక అరుదైన మొత్తం చంద్రగ్రహణం చోటుచేసుకుంది.దీనిని బ్లడ్ మూన్ అని కూడా పిలుస్తారు.గ్రహణం ముంబై, బెంగళూరు, హైదరాబాద్,చెన్నై,కోల్‌కతా,ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో స్పష్టంగా కనిపించింది.చంద్రగ్రహణం రాత్రి 9:37 గంటలకు ప్రారంభమై,11:00 గంటల నుండి 12:22 గంటల వరకు చంద్రుడు పూర్తిగా ఎరుపు రంగులోకి మారి మొత్తం 82 నిమిషాల పాటు కొనసాగింది. రాత్రి 1:28 గంటలకు గ్రహణం పూర్తిగా ముగిసింది.భారత్‌లో ఇది 2022 తర్వాత కనిపించిన అతి పొడవైన చంద్రగ్రహణం. అంతకు ముందు,2018 జూలై 27న దేశమంతా ఇలాంటి గ్రహణం చూడగలిగింది.గ్రహణం దేశంలోని అన్ని ప్రాంతాల నుండి స్పష్టంగా కనిపించింది మరియు ప్రజలు దీన్ని కళ్లతో చూడగలిగారు.కొందరు ప్రేక్షకులు బైనాక్యులర్ లేదా టెలిస్కోప్ ఉపయోగించుకొని సమీపంగా పరిశీలించారు.ప్రత్యేక గాజులు లేదా ఫిల్టర్లు అవసరంలేదు.గ్రహణం భారత్‌తో పాటు ఆసియా, ఆస్ట్రేలియా, యూరప్ మరియు ఆఫ్రికా కొన్ని ప్రాంతాల్లో కూడా కనిపించింది. ఆసియా మరియు ఆస్ట్రేలియాలో చంద్రుడు ఆకాశంలో ఎత్తుగా ఉండటంతో గ్రహణాన్ని ఎక్కువసేపు స్పష్టంగా వీక్షించవచ్చు. యూరప్ మరియు ఆఫ్రికాలో చంద్రుడు మూన్ రైజ్ సమయంలో మాత్రమే కొన్ని నిమిషాల పాటు కనిపించింది.ఈ గ్రహణం తర్వాత,తదుపరి మొత్తం చంద్రగ్రహణం 2026 మార్చి 3న జరగనుంది.ఈ సెప్టెంబర్ 2025 గ్రహణం 2025 సంవత్సరంలో చివరి చంద్రగ్రహణం అవుతుంది.రాత్రి చీకటినుండి సాయంత్రం వరకు, భారతీయులు ఈ అరుదైన ఖగోళ శాస్త్రీయ దృశ్యాన్ని ఆనందించారు.ఆధ్యాత్మిక ప్రాముఖ్యత చంద్రగ్రహణాన్ని శాస్త్రీయ కోణంలో చూడేవారితో పాటు ఆధ్యాత్మికంగా భావించే వారు కూడా ఉన్నారు. పురాణాలు,ఆచారాల ప్రకారం చంద్రగ్రహణ సమయంలో పూజలు, జపాలు, దానాలు చేయడం శుభప్రదమని నమ్మకం ఉంది.అందువల్ల అనేక మంది భక్తులు ఈ సమయాన్ని ప్రార్థనలతో గడిపారు.

# పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ నన్ను అవమానించింది: క్రిస్ గేల్



క్రికెట్‌లో యూనివర్సల్ బాస్‌గా పేరొందిన వెస్టిండీస్ లెజెండరీ ఆటగాడు క్రిస్ గేల్, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తనకు జరిగిన చేదు అనుభవాలను తాజాగా బయటపెట్టాడు. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీతో గడిపిన రోజులు తనకు మరపురాని పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ తనను దారుణంగా అవమానించిందని తెలిపాడు. సీనియర్ ఆటగాడినైన తనను ఓ పిల్లాడిలా చూసిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పంజాబ్ టార్చర్ తట్టుకోలేక అప్పటి కోచ్ అనిల్ కుంబ్లే ముందు తాను బోరున ఏడ్చానని క్రిస్ గేల్ గుర్తు చేసుకున్నాడు. అప్పటి పంజాబ్ కెప్టెన్ కేఎల్ రాహుల్ రిక్వెస్ట్ చేసినా. తాను సీజన్ మధ్యలోనే స్వదేశం వెళ్లిపోయానని తెలిపాడు. వేదనగా మిగిలిపోయాయని గేల్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఎన్నో చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌లు ఆడిన క్రిస్ గేల్ తన ఐపీఎల్ కెరీర్‌ను 2021లో ముగించాడు. తనచివరి సీజన్‌లో పంజాబ్‌కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు. అయితే పంజాబ్ తనకు అవకాశాలు ఇవ్వకుండాఅవమానించిందని తాజాగా ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో క్రిస్ గేల్ ఆరోపించాడ. పంజాబ్ కింగ్స్‌తోనా ఐపీఎల్ ప్రయాణంచాలా ముందుగానేముగిసింది. తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనయ్యాను నిజాయితీగా చెప్పాలంటే ఆ జట్టులో నాకు సరైన గౌరవం లభించలేదు. ఈ లీగ్ కోసం పంజాబ్ ఫ్రాంచైజీ కోసం ఓ సీనియర్ ఆటగాడిగా ఎంతో చేసిన నన్ను సరిగ్గా చూసుకోలేదు. నన్ను ఓ చిన్న పిల్లాడిలా ట్రీట్ చేశారు. నా భుజాలపై ఏదో బరువును మోస్తున్నట్లు అనిపించింది. ఫ్రాంచైజీ వైఖరి కారణంగా నేను తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనయ్యాను. నా జీవితంలో తొలిసారి డిప్రెషన్ లాంటి భావన కలిగింది. అందుకే ఎవరైనా డిప్రెషన్ గురించి మాట్లాడితే. ఆ బాధ ఎలా ఉంటుందో నాకుకొంచెం అర్థమవు తుంది. పంజాబ్ కింగ్స్ టార్చర్ భరించలేకపోయాను. వీలైనంత త్వరగా జట్టును వీడాలనుకున్నాను. డబ్బు కంటే మానసిక ఆరోగ్యం ముఖ్యం అనిపించింది. అప్పటి కోచ్ అనిల్ కుంబ్లేకు ఫోన్ చేసి నా పరిస్థితిని చెప్పాను. అదే సమయంలో టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. కరోనా కారణంగా బయో బబుల్‌లో ఉండటంతో బయటికి వెళ్లేందుకు కూడా ఆస్కారం లేదు. దాంతో నేను తీవ్ర మానసిక వేదనకు గురయ్యాను. పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీకి ఆటగాళ్లను చూసుకునే విధానం తెలియదని అది నన్ను మరింత గందరగోళానికి గురిచేసింది. ముంబై ఇండియన్స్‌తో ఆడిన నా చివరి మ్యాచ్ తర్వాత నేను ఆడటం సరికాదనిపించింది. ప్రశాంతత కరువైన చోటు ఉండి నన్ను నేను నాశనం చేసుకుంటున్నాననిపించింది. అనిల్ కుంబ్లేకు ఫోన్‌చేసి మాట్లాడాను. ఆ సమయంలో నేను తీవ్ర భావోద్వేగానికి గురయ్యాను. నిజం చెప్పాలంటే బోరున ఏడ్చేసాను. అప్పుడు ఫ్రాంచైజీ నడుస్తున్న తీరు. అనిల్ కుంబ్లే ప్రవర్తన పట్ల నేను తీవ్ర నిరాశకు గురయ్యాను. నేను కుంబ్లేకు "ధన్యవాదాలు మిత్రమ్మాఅని చెప్పాను. రాహుల్ నాకు ఫోన్ చేసి.. జట్టులోనే ఉండాలని, తర్వాతి మ్యాచ్ ఆడుతావని ఒప్పించే ప్రయత్నంచేశాడు. కానీ నేనుఅంగీకరించలేదు. మీ అందరికి మంచి జరగాలని చెబుతూ.. బ్యాగ్ సర్దుకొని వెళ్లిపోయాన్న, అని గేల్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌లోకి మళ్లీ రీఎంట్రీ ఇవ్వాలనుకోలేదా? అని యాంకర్ ప్రశ్నించగా. వారుకోరు కోలేదు. తాను రాలేదని బదులిచ్చాడు. పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీకి ఆటగాళ్లను చూసుకునే విధానం తెలియదని, ఈ కారణంగా చాలా మంది ఆటగాళ్ళు ఆ జట్టులో ఆడటానికి ఇష్టపడరని కూడా గేల్ అభిప్రాయపడ్డారు. కరోనా కారణంగా ఐపీఎల్ 2021 రెండు దశల్లో జరిగింది. ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన గేల్‌కరోనా వైరస్ కారణంగా అర్థాంతరంగా ఆగిపోయిన లీగ్. యూఏఈ వేదికగా పూర్తి చేశారు. సెకండ్ ఫేజ్ మధ్యలోనే గేల్ జట్టును వదిలేసి వెళ్లిపోయాడు. సెకండాఫ్ లో మూడు మ్యాచ్‌లకు రెండు మాత్రమే ఆడిన గేల్.. మొత్తం10 మ్యాచ్‌లు ఆడి 21.44 సగటుతో 193 పరుగులు చేశాడు. ఓవరాల్‌గా 142 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన గేల్ 39.72 సగటు, 148.92 స్ట్రైకరేట్‌తో 4965 పరుగులు చేశాడు. 2018లో పంజాబ్ కింగ్స్ జట్టులో చేరిన గేల్.. 2021లో ఆ జట్టును వదిలేసాడు.

# ప్రభాస్ని చూసిభయపడ్డా




**టాలీవుడ్, సెప్టెంబర్08:** సెన్సేషనల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ప్రస్తుతం తన నెక్స్ట్ చిత్రం స్పిరిట్ కోసం రెడీ అవుతున్నాడు. ఈ సినిమాలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో సందీప్ రెడ్డి ఎలాంటి ఫీట్స్ చేయిస్తాడా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. తాజాగా ఓ టాక్ షోలో మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా, తాను ప్రభాస్‌ను చూసి భయపడ్డానని రివీల్ చేశాడు. తనకు బాహుబలి 2 చిత్ర ఇంటర్వెల్ బ్యాంగ్ అంటే చాలా ఇష్టమని, ఆ సినిమాలో ప్రభాస్ పర్ఫార్మెన్స్ చూసి ప్రేక్షకులంతా కేకలు వేస్తూఅరవడం ఇప్పటికీ మర్చిపోలేదనిఅన్నారు. అలాంటి ఇంపాక్ట్ తాను క్రియేట్ చేయగలనో లేదో అనేసందేహంలో ఉన్నట్లు ఆయన తెలిపారు. మొత్తానికి ప్రభాస్ పర్ఫార్మెన్స్, క్రేజీ చూసి సందీప్‌రెడ్డి భయపడటం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ఇక స్పిరిట్ సినిమాలో ఆయన ప్రభాస్‌ను ఎలా చూపెడతాడో చూడాల్సి ఉంది.

# ఆసియా హాకీ కప్ భారత జట్టు విజయం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్08:** భారత హాకీ జట్టు మరోసారి ఆసియా కప్‌లో తన శక్తిని చాటింది. బీహార్‌లోని రాజ్‌గిర్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్, డిఫెండింగ్ ఛాంపియన్ దక్షిణ కొరియాను 41 తేడాతో ఓడించింది. ఈ అద్భుత విజయంతో భారత్ నాలుగోసారి ఆసియా కప్‌ను సొంతం చేసుకుంది. అదే సమయంలో వచ్చే ఏడాది జరగబోయే హాకీ ప్రపంచకప్‌కు కూడా అర్హత సాధించింది. భారత్ ఇంతకు ముందు 2003, 2007, 2017లో ఈ టోర్నీని గెలిచింది. ఇప్పుడు ఎనిమిదేళ్ల విరామం తర్వాత మళ్లీ కప్‌ను అందుకుంది. ఈ విజయంతో భారత జట్టు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. దేశ వ్యాప్తంగా అభిమానులు జట్టును అభినందిస్తున్నారు. ఫైనల్ మ్యాచ్ ముఖ్య ఘట్టాలు ఫైనల్ పోరులో భారత్ ఆరంభం నుంచే ఆధిపత్యాన్ని చూపించింది. 1వ నిమిషం: సుఖ్‌జీత్ సింగ్ వేగంగా ముందుకు దూసుకెళ్లి తొలి గోల్ సాధించాడు. ఈ గోల్‌తో జట్టు ఉత్సాహం రెట్టింపు అయింది. 28వ నిమిషం: దిల్‌ప్రీత్ సింగ్ శక్తివంతమైన దాడితో రెండవ గోల్ నమోదు చేశాడు. 45వ నిమిషం:అదే దిల్‌ప్రీత్ మరోసారి గోల్ చేసి ఆధిక్యాన్ని పెంచాడు. 50వనిమిషం:అమిత్ రోహిదాస్ బలమైన ఫినిషింగ్‌తో నాలుగో గోల్ కొట్టి విజయం ఖరారు చేశాడు. దక్షిణ కొరియా ఒక గోల్ చేసినా, భారత్ దానిని పెద్దగా పట్టించుకోలేదు. మ్యాచ్ మొత్తాన్ని దాదాపు భారత్ నియంత్రించింది. జట్టు సమిష్టి కృషి ఈ విజయంలో ప్రతి ఆటగాడు తన వంతు పాత్ర పోషించాడు. డిఫెన్స్ బలంగా నిలబెట్టారు. మిడ్‌ఫీల్డ్ ఆటగాళ్లు అద్భుత పాసులతో దాడిని నిర్మించారు. స్ట్రైకర్లు గోల్స్‌తో ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచారు. గోల్‌కీపర్ కీలక సందర్భాల్లో అద్భుత సేవ్‌లు చేశాడు. ఈ సమిష్టి కృషే విజయం వెనుక ఉన్న ప్రధాన కారణం. కోచ్ వ్యూహం ఫలితంభారత్ కోచ్ వేసిన వ్యూహం మ్యాచ్‌లో బాగా పనిచేసింది. ప్రతి దాడి కచ్చితంగా ప్రణాళికాబద్ధంగా సాగింది. వేగం, పాసింగ్, ఫినిషింగ్ అన్ని సమతుల్యంగా కనిపించాయి. ఈ వ్యూహాత్మక ఆటే భారత జట్టుకు గెలుపు తెచ్చింది. ఈ విజయంతో భారత్ 2026 హాకీ ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. ఈ టోర్నీ ఆగస్టు 14 నుంచి 30 వరకు బెల్జియం, నెదర్లాండ్స్ వేదికగా జరుగుతుంది. జట్టు అక్కడ కూడా ఇదే స్థాయి ప్రతిభను ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచ వేదికపై ట్రోఫీ సాధించడమే ఇప్పుడు భారత జట్టు ప్రధాన లక్ష్యం. అభిమానుల ఆనందం జట్టు విజయం తరువాత దేశ వ్యాప్తంగా సంబరాలు జరిగాయి. సోషల్ మీడియాలో అభినందనల వర్షం కురిసింది. హాకీ లెజెండ్స్ కూడా ఈ విజయాన్ని ప్రశంసించారు. భారత్ హాకీ పునర్జీవనం పొందుతోందని చాలామంది అభిప్రాయపడ్డారు. ఆసియా కప్ 2025 గెలుపుతో భారత హాకీ చరిత్రలో మరో బంగారు అక్షరం లిఖించబడింది. ఆటగాళ్ల సమిష్టి కృషి, కోచ్ వ్యూహం, అభిమానుల మద్దతుకలిసి ఈ ఘనతను సాధించాయి. ఇప్పుడు ప్రపంచకప్‌లోనూ భారత్ అదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆశిద్దాం.


# తెలుసు కదా సినిమా నాకు ప్రత్యేకం: రాశి ఖన్నా

**టాలీవుడ్, సెప్టెంబర్05:** తెలుగు సినిమా ప్రేక్షకులకు మరో ప్రత్యేకమైన రొమాంటిక్ డ్రామా రాబోతోంది. యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం తెలుసు కదా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ సినిమాలో కథానాయిక రాశి ఖన్నా తన పాత్రకు సంబంధించిన చివరి సన్నివేశాలను ఇటీవల పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తన హృదయానికి దగ్గరైన అనుభూతులను సోషల్ మీడియాలో పంచుకోవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాశి ఖన్నా సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంటూ కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మనసులో నిలిచిపోయే కొన్ని కథలు ఉంటాయి. తెలుసు కద్దా అలాంటి ప్రత్యేకమైన కథ. ఈ సినిమా జర్నీ నా కెరీర్‌లో మరపురానిది. ఈ ప్రయాణంలో నాతో ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మేం సృష్టించిన ఈ అందమైన ప్రపంచంలోకి ప్రేక్షకులు అడుగుపెట్టే రోజు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని రాశారు. ఆమె మాటలు అభిమానుల్లో సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. సినీ వర్గాల్లోనూ మంచి చర్చఈ చిత్రంలో మరో ముఖ్యమైన విశేషం ఏమిటంటే, ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. సినీ పరిశ్రమలో స్టైలిస్ట్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నీరజా కోన, ఈసారి దర్శకత్వ బాధ్యతలు స్వీకరించడం విశేషంగా మారింది. దీంతో ఈ సినిమాపై సినీ వర్గాల్లోనూ మంచి చర్చ నడుస్తోంది. సిద్ధు సరసన రాశి ఖన్నా తో పాటు శ్రీనిధి శెట్టి మరో కథానాయికగా నటిస్తున్నారు. ఈ ముగ్గురి మధ్య సాగే భావోద్వేగాలు, రొమాన్స్, కథలోని మలుపులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని చిత్రబృందం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే నిర్మాణ సంస్థ పలు



విజయవంతమైన చిత్రాలను అందించిన నేపథ్యంలో, తెలుసు కదా పై కూడా ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. భావోద్వేగాలు, సంబంధాల బలాన్ని హృదయానికి హత్తుకునేలా చూపించే రొమాంటిక్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. యువతకు దగ్గరగా ఉండే కథాంశంతో పాటు కుటుంబ ప్రేక్షకులను కూడా ఆకర్షించేలా కంటెంట్ రూపొందించబడిందని సమాచారం. దాదాపు మొత్తం షూటింగ్ పూర్తయిన ఈ చిత్రాన్ని, దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. విడుదల తేదీ ఖరారు కావడంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ఇటీవలే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, షూటింగ్ స్పాట్ స్టిల్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ప్రేక్షకుల్లో ఉత్సుకతను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా సిద్ధు జొన్నలగడ్డ–రాశి ఖన్నా జోడీపై మంచి క్రేజ్ ఉండటంతో, ఈ జంట రొమాంటిక్ కెమిస్ట్రీపై అభిమానులు ఎక్కువగా ఎదురు చూస్తున్నారు.

# మహిళల వరల్డ్ కప్ కు ఆతిథ్యమివ్వనున్న వైజాగ్



**విశాఖపట్నం, సెప్టెంబర్08:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో తొలిసారిగా మహిళల వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ను విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వబోతోంది. ఆదివారం వైజాగ్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఉమెన్స్ వరల్డ్ కప్ ట్రోఫీ ప్రదర్శన కార్యక్రమంలో ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల వరల్డ్ కప్లో ఐదు మ్యాచ్లను వైజాగ్లో నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నాం" అన్నారు. విశాఖలో తొలిసారి జరుగుతున్న ఈ మ్యాచ్ చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. క్రీడా కోటాను 3 శాతంకు విస్తరించడం ఇటీవల జరిగిన బ్రేకింగ్ బౌండరీస్ విత్ నారా లోకేష్ కార్యక్రమం రాష్ట్ర క్రీడా అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10 సంవత్సరాల క్రీడా రోడ్మ్యాప్లో క్రీడా కోటాను 3 శాతంకు విస్తరించడం, క్రీడాకారులకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించడం ముఖ్యాంశాలుగా ఉన్నాయని ఆయన తెలియజేశారు. అక్టోబర్లో జరగనున్న వరల్డ్ కప్ ప్రారంభో త్సవానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ను ఆహ్వానించామని తెలిపారు. టోర్నమెంట్ మాత్రమేకాదు ఇది మిథాలీరాజ్ మెంటార్‌గా, రాబోయే సెంటర్స్ ఆఫ్ ఎక్స లెన్స్తో కలసి గ్రామీణ, పాఠశాలస్థాయి ఆటగాళ్లకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు సిద్ధమవుతాయని అన్నారు. మహిళల వరల్డ్ కప్ కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమేకాదు ఇది ఆంధ్రప్రదేశ్ క్రీడా పునరుజ్జీవనానికిసంకేతం అన్నారు విశాఖ ఈవెంట్ ద్వారా క్రీడా పర్యాటకం, ఉపాధి, మహిళా క్రీడాకారుల అభివృద్ధి కొత్త దారులు తెరుస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ జాయింట్ సెక్రటరీ విజయకుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గిరీష్ దొంగిరి తదితరులు పాల్గొన్నారు.

# తేదీలు, ఆఫర్స్ మరియు ప్రత్యేక బ్యాంక్ డిస్కౌంట్లు ప్రకటించాయి

**విజయవాడ, సెప్టెంబర్05:** ఈ సంవత్సరం అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ వారి వార్షిక ఉత్సవాల సేల్‌లను అధికారికంగా ప్రకటించాయి–అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ మరియు ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్. ఈ సేల్‌లలో స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, హోమ్ అప్లయన్సెస్ మరియు ఇతర విభాగాల్లో భారీ డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఈ సారి కొత్త జీఎస్టీరేట్లు కొన్ని ఉత్పత్తులపై ప్రభావం చూపనుందని, 2,500 రూపాయల కింద పాదరక్షలు, హ్యాండ్‌బ్యాగ్స్, చాక్లెట్స్ మరియు నామ్కీన్‌లపై కూడా మార్పులు ఉంటాయని చెప్పబడింది. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ 2025 అమెజాన్ సేల్ సెప్టెంబర్ 23 మంగళవారం ప్రారంభం కానుంది. ప్రైమ్ సభ్యులు 24 గంటల ముందే ఈ సేల్‌లో భాగంగా ఆఫర్లు అందుకుంటారు. డెబిట్ మరియు క్రెడిట్ కార్డు హోల్డర్లు 10 తక్షణ డిస్కౌంట్ పొందగలరు. ఐఫోన్, సామ్‌సంగ్, స్మార్ట్‌ఫోన్లు మరియు వాటి యాక్సెసరీస్‌పై 40 వరకు తగ్గింపు అందుబాటులో ఉంటుంది. సామ్‌సంగ్, సోనీ, బోట్ వంటి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు 80 వరకు డిస్కౌంట్ పొందుతాయి. వంటి హోమ్ అప్లయన్సెస్‌పై 65 వరకు తగ్గింపు ఉంటుంది. అదనంగా, ఎక్స్ఛేంజ్ బోనస్లు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, ఇన్‌ట్రెస్ట్ ఫ్రీఆప్షన్స్ కూడా అందుబాటులో ఉంటాయి. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ 2025 స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, పెద్ద హోమ్ అప్లయన్సెస్ విభాగాల్లోభారీడిస్కౌంట్లు ఉంటాయి. లిమిటెడ్‌టైమ్ డీల్స్, ఫెస్టివ్ రష్‌అవర్‌ఆఫర్స్, డబుల్ డిస్కౌంట్లు




ప్రత్యేక ఉత్పత్తులపై అందుబాటులో ఉంటాయి. వంటి ఉత్పత్తులు ప్రత్యేక ఆఫర్లలో లభిస్తాయి. బ్యాంక్ ఆఫర్లు మరియు ఆప్షన్స్ అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ బ్యాంక్‌క్రెడిట్/డెబిట్‌కార్డుల ద్వారా10తక్షణ డిస్కౌంట్ అందిస్తుంది. సౌకర్యాలు, ప్రోడక్ట్ ఎక్స్ఛేంజ్ స్కీమ్‌లు మరియు ఫ్లిప్‌కార్ట్ రివార్డ్ ప్రోగ్రామ్ కూడా ప్రత్యేక ఆఫర్లుగా అందుబాటులో ఉంటాయి. ఈ సేల్‌ల ద్వారా వినియోగదారులు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, గేమింగ్ కన్సోల్‌లు, హోమ్ అప్లయన్సెస్ మరియు కొత్త లాంచ్ ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్లను పొందగలరు. వంటి కొత్త డివైస్‌లకు ప్రత్యేక ఆఫర్లు కూడా ఉంటాయి.

# తెలంగాణలో దసరా సెలవులు ప్రకటన




**హైదరాబాద్, సెప్టెంబర్08:** తెలంగాణ ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలకు సెలవులను ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సెలవుల ప్రకటన విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబ సభ్యులకు పండుగను ఆనందంగా జరుపుకోవడానికి అవకాశం కల్పించింది. పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు సెలవుల వివరాలు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, రాష్ట్రంలోని పాఠశాలలకు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు సెలవులు ఉంటాయి. మొత్తం 13 రోజుల పాటు పాఠశాలలు మూసి ఉంటాయి. అదే విధంగా, జూనియర్ కళాశాలలకు సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు సెలవులు వర్తిస్తాయి. జూనియర్ కళాశాలల విద్యార్థులకు 8 రోజుల పాటు సెలవులు ఉంటాయి. సెలవులపై స్పందనదసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడానికి ఈ సెలవులు ఉపయోగపడతాయి. ముఖ్యంగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు తమఇళ్లకు వెళ్లి రావడానికి ఈ సమయం సరిపోతుంది. సెలవుల ప్రకటన పండుగ వాతావరణాన్ని మరింత పెంచింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తమ ఊళ్లకు వెళ్లడానికి ఏర్పాట్లుచేసుకుంటున్నారు. స్కూళ్ల కు, కాలేజీలకు వేర్వేరుగా సెలవుల్ని ఖరారు చేస్తూ అధికారులు ప్రకటన చేశారు. తెలంగాణలో ఈసారి దసరా సెలవుల్ని స్కూళ్లకు, కాలేజీలకు వేర్వేరుగానే ప్రకటించారు. ఇందులో ముందుగా స్కూళ్లకు దసరా సెలవుల్ని ఈ నెల 21 నుంచి అక్టోబర్ 3 వరకూ ప్రకటించారు. అలాగే కాలేజీలకు మాత్రం ఈ నెల 28 నుంచి అక్టోబర్ 5 వరకూ ప్రకటించారు.

# యూట్యూబర్ మౌళిని అభినందిస్తూ బండ్ల గణేశ్ ట్వీట్..

**టాలీవుడ్, సెప్టెంబర్08:** యూట్యూబ్ వేదిక ద్వారా అనేక మంది యువత తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. కామెడీ వీడియోలతో సోషల్ మీడియాలో గుర్తింపు తెచ్చుకున్న వారిలో మౌళి తనూజ్ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారు. మొదట 90స్" వెబ్ సిరీస్‌లో నటుడిగా ప్రేక్షకులను అలరించిన ఆయన, ఇప్పుడు "లిటిల్ హార్ట్స్" సినిమాతో హీరోగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. తొలి సినిమాతోనే విజయాన్ని సాధించడం ఈ చిత్రం సెప్టెంబర్ 5న విడుదలై, మొదటి రోజు నుంచే ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. బాక్సాఫీస్ వద్ద కూడా అనుకున్న దానికంటే ఎక్కువ వసూళ్లు రాబట్టి, విడుదలైన రోజే బ్రేక్ ఈవెన్ సాధించిందని ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ స్థాయిలో తొలి సినిమాతోనే విజయాన్ని సాధించడం నిజంగా అరుదైన విషయం. దీంతో



మౌళిపై అభిమానులు, సినీ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సినిమాలకు దూరంగా ఉంటున్నా సోషల్ మీడియాలో చురుకుగా ఉండే బండ్ల గణేశ్, మౌళి విజయాన్ని అభినందిస్తూ ఓ ట్వీట్ చేశారు. కొడితే నీలా కొట్టాలిరా బాబు దెబ్బ చంపేసావు. ఇక దున్నేయ్ టాలీవుడ్ నీదే" అంటూ ఆయన పోస్ట్ చేసారు.

# టెన్నిస్ లో అల్కరాజ్ అద్భుత గెలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్08:** ప్రపంచ టెన్నిస్‌లో కొత్త తరం ఆధిపత్యం మరింత బలపడుతోంది. స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్కరాజ్, ఇటలీ స్టార్ జానిక్ సిన్నర్ మధ్య యూఎస్ ఓపెన్ ఫైనల్ హోరాహోరీగా సాగింది. చివరికి అల్కరాజ్ విజేతగా నిలిచి మరోసారి తనశక్తిని చాటాడు. ఈ విజయంతో అతను రెండోసారి యూఎస్ ఓపెన్ టైటిల్ గెలుచుకోవడమే కాకుండా, కోల్పోయిన నెంబర్ 1 ర్యాంకును తిరిగి పొందాడు. ఆర్థర్ ఆష్‌స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ ఫైనల్‌ను వర్షం కారణంగా పైకప్పు కింద ఆడించారు. మ్యాచ్ ఆరంభం నుంచే అల్కరాజ్ ఆధిపత్యం కనబరిచాడు. తొలిసెట్‌ను 62తోగెలుచుకున్నాడు. కానీ రెండో సెట్‌లో సిన్నర్ దూకుడుగా ఆడి 6 3తో తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ తర్వాత అల్కరాజ్ శక్తివంతంగా పుంజుకుని 61, 64తో వరుస సెట్లు గెలుచుకుని విజయం సొంతం చేసుకున్నాడు. అల్కరాజ్ కెరీర్‌లో మరో మైలురాయి ఈ టైటిల్ అల్కరాజ్‌కు కెరీర్‌లో ఆరో గ్రాండ్‌స్లామ్ కావడం విశేషం. వయసులో చిన్నవాడైనా అతని ఆటతీరు ప్రాయపరచుకున్న ఆటగాళ్లను తలపిస్తోంది. సన్నివేశం ఏదైనా, ఒత్తిడి ఎంత ఉన్నా, అల్కరాజ్ తన ఫోకస్ కోల్పోడు. ఈ విజయం అతని కెరీర్‌లో మరో బంగారు అక్షరంగా నిలిచింది. పురుషుల టెన్నిస్ చరిత్రలో వరుసగా మూడు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌లో ఒకే జంటతలపడటం ఇదే తొలిసారి. ఈ విజయంతో అల్కరాజ్, సిన్నర్ మధ్యపోటీ మరింత ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకు ఇరువురి మధ్య జరిగిన15మ్యాచ్‌లలో అల్కరాజ్ 10 విజయాలు సాధించగా, సిన్నర్ 5 విజయాలకే పరిమితమయ్యాడు. అలాగే గ్రాండ్‌స్లామ్ టైటిళ్లలో కూడా అల్కరాజ్ (6) సిన్నర్ (4) కంటే ముందంజలో ఉన్నాడు. కొత్త తరం ఆధిపత్యం వీరిద్దరూ గత ఎనిమిది గ్రాండ్‌స్లామ్‌లను గెలుచుకోవడం విశేషం. రోజర్ ఫెడరర్, నాదల్, జొకోవిచ్‌ల ఆధిపత్యం తగ్గుతున్న సమయంలో అల్కరాజ్‌సిన్నర్ జంట కొత్త దశను ప్రారంభించింది. వారి ఆట



శైలి, పోరాట పటిమ, ఫిట్‌నెస్‌కలిసి పురుషుల టెన్నిస్ భవిష్యత్తు తమదేనని చెబుతున్నాయి. ఈ ఫైనల్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరుకావడం మరో ప్రత్యేకత. 2000లో బిల్ క్లింటన్ తర్వాత ఒకసిట్టింగ్ ప్రెసిడెంట్ యూఎస్ ఓపెన్‌ను వీక్షించడం ఇదే మొదటిసారి. ఆయన రాకతో స్టేడియంలో భద్రతాచర్యలుకఠినమయ్యాయి. దీనివల్ల వేలాదిమంది అభిమానులు బయట నిలిచిపోయారు. మ్యాచ్ సుమారు అరగంట ఆలస్యంగా మొదలైంది. స్టేడియం స్క్రీన్లపై ట్రంప్ కనిపించినప్పుడు ప్రేక్షకుల నుంచి మిశ్రమ ప్రతిస్పందన లభించింది. అల్కరాజ్ విజయం కేవలం ఒక టైటిల్ మాత్రమే కాదు. ఇది కొత్త తరం ఆధిపత్యానికి నిదర్శనం. సిన్నర్ గట్టి పోటీ ఇచ్చినా, అల్కరాజ్ తన శక్తిని నిరూపించాడు. ఈ విజయంతో అతను టెన్నిస్ ప్రపంచంలో తన స్థానాన్నిమరింత బలపరిచాడు. రాబోయేరోజుల్లో వీరిద్దరి మధ్య పోటీలు టెన్నిస్ అభిమానులకు మరింత రసవత్తరంగా మారనున్నాయి.

# నన్ను కూడా శ్రీదేవి తన గదిలోకి అనుమతించలేదు : బోనీ కపూర్



**బాలీవుడ్, సెప్టెంబర్08:** దివంగత నటీమణి శ్రీదేవి తన వృత్తి పట్ల ఎంత నిబద్ధతతో ఉండేదో ఆమె భర్త, నిర్మాత బోనీ కపూర్ మరోసారి గుర్తుచేశారు. ఆమె చివరి చిత్రం మామ్ కోసం పారితోషికంలో భాగం వదులుకోవడం ఆమె అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. బోనీ కపూర్ వెల్లడించిన వివరాల ప్రకారం, శ్రీదేవి తన ఫీజు నుంచి 50 నుంచి 70 లక్షలు వదులుకున్నారని తెలిపారు. కారణం సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్. ఈ చిత్రానికి రెహమాన్ తప్పనిసరిగా అవసరమని శ్రీదేవి భావించారని ఆయన చెప్పారు. బడ్జెట్ కారణంగా తాను తొలుత వెనుకడినా, తన ఫీజులోంచే సర్దుబాటు చేసి రెహమాన్‌ను ప్రాజెక్టులోకి తీసుకువచ్చారని బోనీ గుర్తుచేశారు. పాత్రలో మునిగిపోయిన శ్రీదేవి నటనలోకి దిగితే శ్రీదేవి పూర్తిగా ఆ పాత్రలోనే మునిగిపోయేదని బోనీ తెలిపారు. మామ్ షూటింగ్ కోసం జార్జియా వెళ్లినప్పుడు, తాను బస చేస్తున్న హోటల్ గదిలోకి తన భర్తకే అనుమతి ఇవ్వలేదని చెప్పారు. పాత్రపై దృష్టి మరలకూడదు" అనేదే ఆమె ఉద్దేశమని ఆయన వివరించారు. శ్రీదేవి కేవలం నటనలోనే కాకుండా భాషలపై కూడా ఎంతో శ్రద్ధ చూపించేవారని బోనీ గుర్తుచేశారు. తెలుగు, మలయాళ చిత్రాల్లో తనే డబ్బింగ్ చెప్పుకునే ఆమె, ఉచ్చారణ తప్పులేకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. ముఖ్యంగా మలయాళ డబ్బింగ్ సమయంలో ఒక డబ్బింగ్ ఆర్టిస్టును పక్కనే కూర్చోబెట్టుకుని ప్రతి పదాన్ని సరిచూసుకునేవారని చెప్పారు. హిందీ డబ్బింగ్ కోసం ప్రత్యేక శిక్షణ హిందీ డబ్బింగ్‌లో ఎలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు శ్రీదేవి ఒక టీచర్‌తో డబ్బింగ్ థియేటర్‌లోనే శిక్షణ తీసుకున్నారని బోనీ వెల్లడించారు. తన పెర్ఫార్మెన్స్‌ను మరింత సహజంగా చూపించేందుకు ఎలాంటి కష్టాన్నైనా భరించేవారని చెప్పారు. శ్రీదేవి త్యాగం, నిబద్ధత, పట్టుదల–ఇవన్నీ ఆమెను అతిలోకసుందరిగా నిలబెట్టాయని బోనీ కపూర్ అన్నారు. ఒక చిత్రం కోసం తన పారితోషికాన్ని వదిలేయడం, పాత్రలో పూర్తిగా లీనమవడం, భాషపై శ్రద్ధ చూపించడం–ఇవన్నీ ఆమె కళ పట్ల ఎంతటి గౌరవం చూపించేదో సూచిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

# మామకు పోటీగా రాజారెడ్డి రాణించినా?

**విజయవాడ, సెప్టెంబర్08:** ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు వైఎస్ రాజారెడ్డి రాజకీయ ప్రవేశంపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల కాలంలో తల్లి పర్యటనల్లో తరచూ పాల్గొంటూ, ప్రజలతో మమేకమవుతూ కనిపిస్తున్నారు. కర్నూలు ఉల్లి మార్కెట్ సందర్శనలో రైతుల సమస్యలు అడిగి తెలుసుకోవడం ఆయన రాజకీయ అరంగేట్రానికి సంకేతంగాభావిస్తున్నారు. వైఎస్సార్ వారసత్వం కొనసాగించాలన్న రాజారెడ్డి సంకల్పం వైఎస్సార్ కుటుంబంలో విభేదాలు ఉన్నా, రాజారెడ్డి తన తాత వైఎస్ రాజశేఖర రెడ్డి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తారని విశ్లేషకులు చెబుతున్నారు. ఆయన విద్యార్హతలు కూడా గమనార్హం. హైదరాబాద్‌లోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యనభ్యసించిన ఆయన, అమెరికాలో డల్లాస్ యూనివర్సిటీలో పూర్తిచేశారు. తరువాత అప్లైడ్ ఎకనామిక్స్, ప్రెడిక్టివ్ అనలిటిక్స్‌లో పట్టా సాధించారు. వ్యక్తిగత జీవితం 2024లో రాజారెడ్డి అట్లూరి ప్రియను వివాహం చేసుకున్నారు. జోధ్‌పూర్‌లో జరిగిన ఈ వివాహం ఘనంగా జరిగింది. చదువులోనూ, కుటుంబ నేపథ్యంలోనూ ఆయనకు బలమైన స్థానం ఉంది. కడప జిల్లా ఎప్పటినుంచో వైఎస్సార్ కుటుంబానికి గట్టి కోట. జగన్, వివేకానంద రెడ్డి, విజయమ్మ ఇక్కడి నుంచే రాజకీయంగా ఎదిగారు. అదే బాస్టియన్‌లో రాజారెడ్డి ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. వైసీపీ ఇప్పటికే టీడీపీ, జనసేన కూటమి నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్న సమయంలో, రాజారెడ్డి రంగప్రవేశం జగన్‌కు కొత్త సవాలుగా మారే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.